క్లుప్తంగా

ఇసుక అక్రమ రవాణాపై విచారణ

గండేడ్: ఇసుక అక్రమ రవాణా వివాదం రాజుకుంటోంది. దీనిని ఉన్నతాధికారులు సీరియస్‌గా పరిగణిస్తున్నారు. ఇందులో భాగంగా ఆర్డీఓ మంగళవారం గండేడ్ తహసీల్దార్ నాగలక్ష్మికి ఫోన్‌చేసి ఇసుక అక్రమ రావాణాపై ఆరా తీశారు. నాలుగైదు రోజులకిందట ఓ వ్యాపారి ఇసుక అక్రమ రవాణాకు లీడర్లకు, పోలీసులకు డబ్బులు ఇస్తున్నామని తనను వేధిస్తున్నారని తాను కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని ఆడియో వాట్సప్ గ్రూపుల్లో పెట్టడంతో హాల్‌చల్ అయ్యింది. ఈ నేపథ్యంలో దీనిపై అటు పోలీసు ఇటు రెవెన్యూ అధికారులు ఆరా తీస్తున్నారు. ఇందులో భాగంగా ఆర్డీఓ తహసీల్దార్‌తో మాట్లాడారు. పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని కోరారు. దీంతో ఆమె రంగారెడ్డిపల్లి వాగు వద్దకు చేరుకొని ఆరా తీశారు. వీడియో వైరల్ చేసిన వ్యాపారిని సైతం ఆమె పిలిపించి మాట్లాడారు. ఎవరెవరికి ఎంతెంత ఇస్తున్నారన్న విషయాలను కూడా ఆమె సేకరించారు. ఈ విషయాలను ఆర్డీఓకు నివేదిక పంపనున్నట్లు వివరించారు. అనంతరం ఆమె రంగారెడ్డిపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులను కోరారు.

రిజర్వేషన్లను పరిరక్షించుకుందాం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్)/స్టేషన్ మహబూబ్‌నగర్: దేశంలో అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు బదివుల్లాబేగ్, ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ, పట్టణ అధ్యక్షుడు ముస్తాక్, నాయకులు భూపతి, వెంకట్, సుమన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. పార్టీ నిర్ణయం మేరకు ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులు చల్లా వంశీచంద్‌రెడ్డి, డాక్టర్ మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విజ్ఞప్తి చేశారు. దేశంలో ప్రజాస్వామ్యం బతకాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలన్నా, రిజర్వేషన్లను పరిరక్షించుకోవాలన్నా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు కోరారు.

వృథాగా తాగునీరు

మాగనూర్: మండలంలోని గ్రామ చెరువు సమీపంలో ఎన్‌హెచ్–167 పక్కన మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి నాలుగు రోజులుగా చెరువులోకి తాగునీరు వృథాగా పోతున్న పట్టించుకునే వారు లేరని ప్రజలు వాపోతున్నారు. పైపులైన్ పగిలి పోవడంతో సుమారుగా మాగనూర్, కృష్ణా మండలాల్లోని 40గ్రామాలకు పైగా తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఒక వైపు వేసవి కాలంలో తాగునీటి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మిషన్ భగీరథ అధికారులు స్పందించి పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

గడప గడపకూ బీఆర్‌ఎస్



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతీ కార్యకర్త, నాయకుడు గడప గడపకూ వెళ్లి ప్రచారం చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని మాచన్‌పల్లి, కోటకదిర, పోతన్‌పల్లి గ్రామాలలో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో బీఆర్‌ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. ప్రతీ గడపకు వెళ్లి కాంగ్రెస్, బీజేపీ మోసాలను వివరించాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి భారీ మెజారిటీ తెచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బి.రాజేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా నీటి తొట్లు

- వేసవి నేపథ్యంలో పశువులకు తప్పని నీటికరువు



హన్వసానిపల్లిలో..



నవాబుపేట మండలం పోమాల్‌లో వృథాగా నీటి తొట్టి



కూచూర్‌లో..



కారుకొండలో..

నవాబుపేట: పశువులకు వేసవిలో దాహార్తి తీర్చేందుకు గతంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పశువుల నీటి తొట్లు నిరుపయోగంగా మారుతున్నాయి. గతంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా ప్రతిగ్రామంలో పశుసంపదను బట్టి వీటి ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లో 2 తొట్లకు తగ్గకుండా నిర్మాణం చేశారు. దాదాపుగా రూ. 25 వేలు నిర్మాణానికి వెచ్చించారు. వాటిని పర్యవేక్షించేందుకు సైతం పంచాయితీలకు నిధులు ఇచ్చారు. కాగా మొదట్లో వాటిని బాగానే వినియోగించారు. అయితే తాజాగా వాటిని వృథాగా వదిలేశారు. దీంతో నీటి పశువులకు నీరుతాగించేందుకు ప్రత్యేక వనరు లేకుండా పోతోంది. వేసవిలో అత్యవసరం ఉన్న తరుణంలో సైతం వీటిని వినియోగించక పోవడంతో పశువులకు సమస్యగా మారుతోంది. దీనికి తోడు ప్రస్తుతం చెరువులు, కుంటల్లోనూ నీరు లేక పోవటంతో పశువులకు మరింత శాపంగా పరిణమిస్తోంది. నేపథ్యంలోనే అధికారులు చర్యలు తీసుకుని వెంటనే వాటిని ఉపయోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు.

పర్యవేక్షణ పంచాయతీలదే

పశువుల నీటి తొట్లను నిర్మాణం చేసి పంచాయతీలకు అప్పగించాం. వారే పర్యవేక్షణ చేసుకోవాల్సి ఉంది. ఉపాధిహామీ పథకంలో ప్రత్యేకంగా వాటిని నిర్మించారు. గత ప్రభుత్వ హయాంలో మండలం మొత్తం 104 తొట్లు నిర్మాణం చేసి గ్రామాలకు అప్పగించాం. తాజాగా వాటిని ఉపయోగించి పశువులకు నీరు అందించేలా చేయాలని పంచాయతీ అధికారులకు వివరిస్తాం.

– జ్యోతి, ఈజీఎస్ ఏపీఓ

పంద్రాగస్టులోగా రుణమాఫీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ రూరల్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారని.. పంద్రాగస్టులోగా ఏకకాలంలో రూ. 2 లక్షలు రైతు రుణమాఫీ చేస్తామని యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహాస్వామి సాక్షిగా ఆయన మాట ఇచ్చారని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం కోడూర్, తెలుగుగూడెం, అప్పాయిపల్లి, ఓబ్లాయిపల్లి తండా, ఓబ్లాయిపల్లి గ్రామాల్లో ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ పాలనలో కేసీఆర్ పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయలేదని.. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ. లక్ష కోట్లు కేటాయించారన్నారు. రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరుపై సవతి తల్లి ప్రేమ చూపారని మండిపడ్డారు. చల్లా వంశీచంద్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, బెక్కరి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి, మాజీ జెడ్పీటీసీ శేఖర్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు గోవింద్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, నాయకులు ప్రతాప్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, మోహన్‌రెడ్డి, ఆంజనేయులు, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో చికిత్స చేయించుకోవాలి



పరీక్షలు చేస్తున్న జిల్లా అధికారి జరీనాబేగం

గండేడ్: లెప్రసీ బాధితులు సకాలంలో చిక్సితలు చేయించుకోవాలని జిల్లా అధికారిణి జరీనాబేగం పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆరోగ్యకేంద్రంలో సల్కర్‌పేట్, పగిడ్యాల్, బల్సురగొండ, రంగారెడ్డిపల్లి తదితర గ్రామాల నుంచి వచ్చిన 35 మందికి పరీక్షలు నిర్వహించారు. కాగా ముగ్గురికి పాజిటివ్ ఉన్నట్లు తెలిపారు. దీంతో వారికి మందులు అందజేశారు. లెప్రసీ ప్రమాదకరమైంది కాదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వ్యాధి సోకినట్లు అనుమానం వస్తే సమీప కేంద్రాలకు వెళ్లి పరీక్షించుకోవాలన్నారు. మందులు సరిగ్గా వాడితే సరిపోతుందన్నారు. గ్రామాల్లో ఆశా వర్కర్లు, ఆయా సబ్‌సెంటర్ల వైద్య సిబ్బంది అవగాహన కల్పించి వారు సకాలంలో వైద్య సేవలు పొందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా లెప్రసీ సూపర్‌వైజర్ నర్సింహారెడ్డి, మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

నాలుగు నెలల్లో రూ. 160 కోట్లు



ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

బాలానగర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కేవలం నాలుగు నెలల్లో రూ.160 కోట్ల రోడ్లు తీసుకువచ్చానని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. మంగళవారం గౌతాపూర్, బోడజానంపేట్, నమ్య తండా, అప్పాజిపల్లి, మొదంపల్లి, ఏడు గుట్టల తండా, పెద్దరేవళ్లి, చిన్నరేవళ్లి తదితర గ్రామాల్లో వంశీచంద్‌రెడ్డి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వంశీచంద్ రెడ్డిని గెలిపిస్తే ముఖ్యమంత్రితో మాట్లాడి రూ. వెయ్యి కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని.. మహిళలకు దండం పెట్టి ఓట్లు వేయాలని కోరారు. విద్యుత్ బిల్లులు 200 యూనిట్ల లోపువారు ఎవరూ కట్టవద్దని సూచించారు. త్వరలో నియోజవర్గానికి 7 కొత్త బస్సులు వస్తాయని.. ప్రాధాన్యం ఉన్న రూట్లలో వేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఇచ్చిన మాట ప్రకారం పాఠశాలలు తిరిగి ప్రారంభం అయ్యేలోపు నియోజక వర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 20 వేల మంది విద్యార్థులకు ఉచితంగా సొంత డబ్బులతో బూట్లు పంపిణీ చేస్తానని అన్నారు. అదనంగా పాఠశాలలో టీవీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అధునాతన విద్యను అందిస్తామని అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమించుకున్న వారు జూన్ 4వ తేదీ నాటికి తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలని సూచించారు. అంతకుముందు పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి నాయకులు కార్యకర్తలు పార్టీలో చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

భూత్పూర్: తాటిపర్తికి చెందిన నరేష్ గౌడ్ (30) చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. నరేష్ గౌడ్‌తో పాటు ఆదే గ్రామానికి చెందిన బాలకృష్ణ క్యాటరింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం భూత్పూర్ మున్సిపాలిటీలోని శేరిపల్లి (బి)లో క్యాటరింగ్ ఆర్డర్ రావడంతో ట్రాలీ ఆటోలో క్యాటరింగ్‌కు వెళ్లారు. తిరిగి తాటిపర్తి వెళ్తుండగా గ్రామ సమీపంలో ట్రాలీ ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో నరేష్‌గౌడ్‌కు తీవ్రగాయాలు కాగా, బాలకృష్ణ స్వల్పగాయాలతో బయటపడ్డాడు. కాగా నరేష్‌ను చికిత్స నిమిత్తం 108లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. కాగా అదేరోజు రాత్రి చికిత్స పొందుతూ అతడు మృతిచెందాడు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. కాగా నరేష్ గౌడ్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు నారాయణ గౌడ్, నర్సింహులు గౌడ్, సత్యనారాయణ, మాజీ సర్పంచ్‌లు వెంకటయ్య, ఫసియొద్దీన్‌లు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

భక్తిశ్రద్ధలతో చండీహోమం



మీనాంబరం ఆలయంలో పల్లకీసేవ

జడ్చర్ల టౌన్: అమావాస్య పురస్కరించుకుని లోక కల్యాణార్థం స్థానిక శ్రీగిరిక్షేత్రం అష్టలక్ష్మి ఆలయంలో భక్తిశ్రద్ధలతో చండీహోమం నిర్వహించారు. ఆచార్య కృష్ణస్వామి నేతృత్వంలో అమ్మవారికి ముందుగా కుంకుమార్చన, పంచామృతాభిషేకం జరిపించారు. అనంతరం వేదమంత్రోచ్ఛరణాల మధ్య చండీహోమం చేశారు. అనంతరం అన్నదానం చేపట్టారు. బాదేపల్లి పెద్దగుట్ట వద్ద ఉన్న వీరభద్రస్వామి ఆలయంలోనూ అమావాస్య పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

పల్లకీసేవ

మాసశివరాత్రి పురస్కరించుకుని సోమవారం అర్ధరాత్రి మండలంలోని మీనాంబరం పరుసవేదీశ్వర ఆలయంలో పల్లకీసేవ, శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వేడుకలతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది.

‘బీఆర్‌ఎస్ గెలుపు గుణపాఠమవ్వాలి’



ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల: లోక్‌సభ ఎన్నికలలో బీఆర్‌ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన బాదేపల్లిలోని జవహర్‌నగర్, పాతబజార్ తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అందాయా అంటూ పలకరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలంమైందని.. బీఆర్‌ఎస్‌ను గెలిపించి కాంగ్రెస్ తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నాయకులు రంజిత్‌బాబు, నర్సింహులు, ఉమాశంకర్, దేవ, శ్రీనివాస్‌యాదవ్, పరమటయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్: పాలమూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రస్తుత ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించి తెలంగాణ వాదాన్ని పార్లమెంట్‌లో వినిపించేలా చేయాలని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం హేమాజిపూర్‌లో ప్రచారం నిర్వహించారు. నాయకులు వాల్యానాయక్, నాగేష్, కోల్‌కుంట వాల్యా తదితరులు పాల్గొన్నారు.

కంకర రోడ్డుపై కష్టాలు ఇంకెన్నాళ్లు



రాజాపూర్: మండల పరిధిలోని సింగమ్మ గడ్డ తండా నుంచి అంజమ్మ తండా వరకు బీటీరోడ్డు మంజూరు కావడంతో రోడ్డు పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ కంకరవేసి వదిలేశాడు. నెలలు గడుస్తున్నా బీటీ వేయకపోవడంతో ప్రతిరోజు వాహనదారులు, గిరిజన తండాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే ఎండాకాలం కావడంతో పరిచిన కంకరరోడ్డుపై వాహనాలతో వెళ్తుంటే టైర్లు పగిలి ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నారు.

రాజాపూర్‌లో భద్రతా బలగాల కవాతు



కవాతులో పాల్గొన్న సిబ్బంది

రాజాపూర్: మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో భద్రతా బలగాల కవాతు నిర్వహించారు. ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీఎస్పీ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించకుండ సహకరించాలన్నారు. జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జునగౌడ్, ఎస్ఐ రవి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి

చిన్నచింతకుంట: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బండ్రపల్లి, పర్థిపురం, లాల్‌కోట, నెల్లికొండి, ఉంద్యాల, చిన్నచింతకుంట, అల్లిపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని.. అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం కల్పిస్తుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. బీజేపీ పదేళ్ల పాలనలో అభివృద్ధి కుంటు పడిందన్నాడు. పేద ప్రజల సంక్షేమం, ఉద్యోగ కల్పన, రైతుల రుణమాఫీ, గిట్టుబాటు ధర గాలికి వదిలేశారన్నారు. ఇప్పుడు రాముడి పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు అడిగేందుకు వస్తున్నారని మండి పడ్డారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చుపెట్టడం సమంజసం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి మతతత్వ పార్టీలకు ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్‌కుమార్‌రెడ్డి, యువజన నాయకుడు మిథున్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖాళీబిందెలతో రోడ్డెక్కిన మహిళలు



రోడ్డుపై ఆందోళన చేస్తున్న మహిళలు

రాజాపూర్: మండల కేంద్రంలోని మూడో వార్డులో గత నెల రోజులుగా మిషన్ భగీరథ నీరు రావడం లేదు. దీంతో మంగళవారం వార్డులోని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాళీబిందెలతో కుచ్చర్‌కల్ రోడ్డులో బైఠాయించి ధర్నా చేశారు. సమస్యపై సంబంధిత అధికారులకు వివరించిన వారు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పరిష్కరించకపోతే జాతీయ రహదారిపై ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

డాక్టరేట్ ప్రదానం



మహబూబ్‌నగర్ న్యూటౌన్: పల్లెమోనికాలనీకి చెందిన ఎం. రాజలక్ష్మికి ఆంగ్ల సాహిత్యంలో ఉస్మానియా యూనివర్సిటీ మంగళవారం డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆంగ్ల విభాగం అధ్యాపకులు డాక్టర్ బి.అశోక్ పర్యవేక్షణలో ఆమె చేసిన అధ్యయనానికి గానూ డాక్టరేట్ వరించినట్లు వివరించారు. ప్రస్తుతం ఆమె తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, ఆంగ్ల విభాగం అధిపతిగా పనిచేస్తున్నారు.

పథకాలను ప్రజలకు వివరించాలి



వెన్నాచేడ్‌లో ఇంటింటి ప్రచారం

నవాబుపేట: మండల పరిధిలోని గిరిజన తండాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. డీసీసీ అధికార ప్రతినిధి దుశ్యంత్‌రెడ్డి పుట్టోనిపల్లి తండా, రాంసింగ్, పున్యానాయక్, హాజిలాపూర్, వెంకటేశ్వర, మెట్టుగడ్డతండాల్లో పర్యటించి ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి ఓటేయాలని కోరారు. పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య, ఎంపీటీసీ తులసీరాం నాయక్, గోపాల్‌నాయక్, నీల్యానాయక్, వాసు యాదవ్, రాజశేఖర్ ఉన్నారు.

గండేడ్: కాంగ్రెస్‌తోనే సుపరిపాలన సాధ్యం అని జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శి గంగుల పుల్లారెడ్డి, మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి పేర్కొన్నారు. వెన్నాచేడ్, సల్కర్‌పేట్, మన్సూర్‌పల్లి, కొండాపూర్, కొండ్రెడ్డిపల్లి, జిన్నారం, గండేడ్ తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నరసింహరావు, అనంతలక్ష్మారెడ్డి, ఆశిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ బాలయ్య పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ రూరల్: పదేళ్ల బీజేపీ పాలనలో దేశం అభివృద్ధిలో వెనుకబడిందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా కమిటీ సభ్యుడు కడియాల మోహన్ అన్నారు. మంగళవారం మండలంలో బీజేపీని ఓడించండి, దేశాన్ని రక్షించండి అనే నినాదంతో ప్రచారం నిర్వహించారు. చల్లా వంశీచంద్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సీపీఎం ప్రచురించిన కరపత్రాలు, బుక్‌లెట్స్‌ను ప్రజలకు పంపిణీ చేశారు. నాయకులు హన్మంతు, ఖాదర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు. వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ఎమ్మార్పీఎస్ (టీఎస్) దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెపోగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు ఎన్నికల ప్రచారం ప్రచారం నిర్వహించారు. మంగళవారం మండలంలోని మాచన్‌పల్లి, పోతన్‌పల్లి, కోటకదిర గ్రామాల్లో పర్యటించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల కృష్ణ, కార్యదర్శి నరసింహ పాల్గొన్నారు.

దేశంలో నూటికి 85 శాతం ఉన్న అణగారిన వర్గాల అభివృద్ధితో పాటు దళిత బహుజనుల ఆడబిడ్డలకు, దళితులకు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రక్షణ ఉంటుందని మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మూలె కేశవులు తెలిపారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్లు రద్దు చేస్తారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించుకుందామని కోరారు. నాయకులు యాదయ్య, చర్ల శ్రీను, రాజయ్య, లక్ష్మణ్, మైబు, ఆనంద్, విష్ణుమూర్తి పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న సీపీఎం నాయకులు

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం



జిల్లాకేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న గంజి వెంకన్న తదితరులు

స్టేషన్ మహబూబ్‌నగర్: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని న్యూప్రేమనగర్ 18వ వార్డులో మంగళవారం బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థికి మద్దతుగా ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గంజి వెంకన్న మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో నాయకులు అనిల్‌కుమార్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

గండేడ్: అర చేతిలో స్వర్గం చూపిస్తామంటూ టన్నుల కొద్దీ హామీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పెంట్యానాయక్ పేర్కొన్నారు. మంగళవారం కొండ్రెడ్డిపల్లి, పగిడ్యాల్, వెన్నాచేడ్, బల్సురగొండ, జిన్నారం, పెద్దవార్వాల్, పంచాంగల్ తండా తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పీఏసీఎస్ డైరెక్టర్‌లు రాంరెడ్డి, వెంకటయ్య, రాజ్‌కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్: తెలంగాణ ప్రజలను అమలు సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ మోసం చేసిందని, పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని మద్దిగట్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, విండో చైర్మన్ కదిరె అశోక్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

రాజాపూర్: కాంగ్రెస్ పాలనను ప్రజలు ఛీ కొడుతున్నారని మండల అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, మాజీ సర్పంచ్ కొప్పెరిబచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, విజయ్, రమేష్‌నాయక్, మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట: ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి సతీమణి గీతారెడ్డి మంగళవారం ఇప్పటూర్, కూచూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్ల చేతిలో చేయి వేసి ఓటేయాలని కోరారు.

మహమ్మదాబాద్: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను తప్పకుండా గెలిపించాలని జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం సంగాయపల్లి, బాపనికుంటతండా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అధ్యక్షుడు భిక్షపతి, గోపాల్‌రెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మద్దిగట్లలో..

క్లుప్తంగా

ఇసుక అక్రమ రవాణాపై విచారణ

గండేడ్: ఇసుక అక్రమ రవాణా వివాదం రాజుకుంటోంది. దీనిని ఉన్నతాధికారులు సీరియస్‌గా పరిగణిస్తున్నారు. ఇందులో భాగంగా ఆర్డీఓ మంగళవారం గండేడ్ తహసీల్దార్ నాగలక్ష్మికి ఫోన్‌చేసి ఇసుక అక్రమ రావాణాపై ఆరా తీశారు. నాలుగైదు రోజులకిందట ఓ వ్యాపారి ఇసుక అక్రమ రవాణాకు లీడర్లకు, పోలీసులకు డబ్బులు ఇస్తున్నామని తనను వేధిస్తున్నారని తాను కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని ఆడియో వాట్సప్ గ్రూపుల్లో పెట్టడంతో హల్‌చల్ అయ్యింది. ఈ నేపథ్యంలో దీనిపై అటు పోలీసు ఇటు రెవెన్యూ అధికారులు ఆరా తీస్తున్నారు. ఇందులో భాగంగా ఆర్డీఓ తహసీల్దార్‌తో మాట్లాడారు. పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని కోరారు. దీంతో ఆమె రంగారెడ్డిపల్లి వాగు వద్దకు చేరుకొని ఆరా తీశారు. వీడియో వైరల్ చేసిన వ్యాపారిని సైతం ఆమె పిలిపించి మాట్లాడారు. ఎవరెవరికి ఎంతెంత ఇస్తున్నారన్న విషయాలను కూడా ఆమె సేకరించారు. ఈ విషయాలను ఆర్డీఓకు నివేదిక పంపనున్నట్లు వివరించారు. అనంతరం ఆమె రంగారెడ్డిపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులను కోరారు.

రిజర్వేషన్లను పరిరక్షించుకుందాం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్)/స్టేషన్ మహబూబ్‌నగర్: దేశంలో అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు బదివుల్లాబేగ్, ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ, పట్టణ అధ్యక్షుడు ముస్తాక్, నాయకులు భూపతి, వెంకట్, సుమన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. పార్టీ నిర్ణయం మేరకు ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులు చల్లా వంశీచంద్‌రెడ్డి, డాక్టర్ మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విజ్ఞప్తి చేశారు. దేశంలో ప్రజాస్వామ్యం బతకాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలన్నా, రిజర్వేషన్లను పరిరక్షించుకోవాలన్నా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు కోరారు.

వృథాగా తాగునీరు

మాగనూర్: మండలంలోని గ్రామ చెరువు సమీపంలో ఎన్‌హెచ్‌–167 పక్కన మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి నాలుగు రోజులుగా చెరువులోకి తాగునీరు వృథాగా పోతున్న పట్టించుకునే వారు లేరని ప్రజలు వాపోతున్నారు. పైపులైన్ పగిలి పోవడంతో సుమారుగా మాగనూర్, కృష్ణా మండలాల్లోని 40గ్రామాలకు పైగా తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఒక వైపు వేసవి కాలంలో తాగునీటి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మిషన్ భగీరథ అధికారులు స్పందించి పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

గడప గడపకూ బీఆర్‌ఎస్



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతీ కార్యకర్త, నాయకుడు గడప గడపకూ వెళ్లి ప్రచారం చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని మాచన్‌పల్లి, కోటకదిర, పోతన్‌పల్లి గ్రామాలలో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో బీఆర్‌ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. ప్రతీ గడపకు వెళ్లి కాంగ్రెస్, బీజేపీ మోసాలను వివరించాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి భారీ మెజారిటీ తెచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బి.రాజేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా నీటి తొట్లు

- వేసవి నేపథ్యంలో పశువులకు తప్పని నీటికరువు



హన్మసానిపల్లిలో..



నవాబుపేట మండలం పోమాల్‌లో వృథాగా నీటి తొట్టి



కారుకొండలో..



కూచూర్‌లో..

నవాబుపేట: పశువులకు వేసవిలో దాహార్తి తీర్చేందుకు గతంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పశువుల నీటి తొట్లు నిరుపయోగంగా మారుతున్నాయి. గతంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా ప్రతిగ్రామంలో పశుసంపదను బట్టి నీటి ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లో 2 తొట్లకు తగ్గకుండా నిర్మాణం చేశారు. దాదాపుగా రూ. 25 వేలు నిర్మాణానికి వెచ్చించారు. వాటిని పర్యవేక్షించేందుకు సైతం పంచాయితీలకు నిధులు ఇచ్చారు. కాగా మొదట్లో వాటిని బాగానే వినియోగించారు. అయితే తాజాగా వాటిని వృథాగా వదిలేశారు. దీంతో నీటి పశువులకు నీరుతాగించేందుకు ప్రత్యేక వనరు లేకుండా పోతోంది. వేసవిలో అత్యవసరం ఉన్న తరుణంలో సైతం వీటిని వినియోగించక పోవడంతో పశువులకు సమస్యగా మారుతోంది. దీనికి తోడు ప్రస్తుతం చెరువులు, కుంటల్లోనూ నీరు లేక పోవటంతో పశువులకు మరింత శాపంగా పరిణమిస్తోంది. నేపథ్యంలోనే అధికారులు చర్యలు తీసుకుని వెంటనే వాటిని ఉపయోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు.

పర్యవేక్షణ పంచాయతీలదే

పశువుల నీటి తొట్లను నిర్మాణం చేసి పంచాయతీలకు అప్పగించాం. వారే పర్యవేక్షణ చేసుకోవాల్సి ఉంది. ఉపాధిహామీ పథకంలో ప్రత్యేకంగా వాటిని నిర్మించారు. గత ప్రభుత్వ హయాంలో మండలం మొత్తం 104 తొట్లు నిర్మాణం చేసి గ్రామాలకు అప్పగించాం. తాజాగా వాటిని ఉపయోగించి పశువులకు నీరు అందించేలా చేయాలని పంచాయతీ అధికారులకు వివరిస్తాం.

– జ్యోతి, ఈజీఎస్ ఏపీఓ

నాలుగు నెలల్లో రూ. 160 కోట్లు



ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

బాలానగర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కేవలం నాలుగు నెలల్లో రూ.160 కోట్ల రోడ్లు తీసుకువచ్చానని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. మంగళవారం గౌతాపూర్, బోడజానంపేట్, నమ్య తండా, అప్పాజిపల్లి, మొదంపల్లి, ఏడు గుట్టల తండా, పెద్దరేవల్లి, చిన్నరేవల్లి తదితర గ్రామాల్లో వంశీచంద్ రెడ్డి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వంశీచంద్ రెడ్డిని గెలిపిస్తే ముఖ్యమంత్రితో మాట్లాడి రూ. వెయ్యి కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని.. మహిళలకు దండం పెట్టి ఓట్లు వేయాలని కోరారు. విద్యుత్ బిల్లులు 200 యూనిట్ల లోపువారు ఎవరూ కట్టవద్దని సూచించారు. త్వరలో నియోజవర్గానికి 7 కొత్త బస్సులు వస్తాయని.. ప్రాధాన్యం ఉన్న రూట్లలో వేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఇచ్చిన మాట ప్రకారం పాఠశాలలు తిరిగి ప్రారంభం అయ్యేలోపు నియోజక వర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 20 వేల మంది విద్యార్థులకు ఉచితంగా సొంత డబ్బులతో బూట్లు పంపిణీ చేస్తానని అన్నారు. అదనంగా పాఠశాలలో టీవీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అధునాతన విద్యను అందిస్తామని అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమించుకున్న వారు జూన్ 4వ తేదీ నాటికి తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలని సూచించారు. అంతకు ముందు పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి నాయకులు కార్యకర్తలు పార్టీలో చేశారు.

‘బీఆర్‌ఎస్ గెలుపు గుణపాఠమవ్వాలి’



ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల: లోక్‌సభ ఎన్నికలలో బీఆర్‌ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన బాదేపల్లిలోని జవహర్‌నగర్, పాతబజార్ తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అందాయా అంటూ పలకరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలంమైందని.. బీఆర్‌ఎస్‌ను గెలిపించి కాంగ్రెస్ తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నాయకులు రంజిత్‌బాబు, నర్సింహులు, ఉమాశంకర్, దేవ, శ్రీనివాస్‌యాదవ్, పరమటయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్: పాలమూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రస్తుత ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించి తెలంగాణ వాదాన్ని పార్లమెంట్‌లో వినిపించేలా చేయాలని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం హేమాజిపూర్‌లో ప్రచారం నిర్వహించారు. నాయకులు వాల్యానాయక్, నాగేష్, కోల్‌కుంట వాల్యా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి

చిన్నచింతకుంట: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బండ్రపల్లి, పర్థిపురం, లాల్‌కోట, నెల్లికొండి, ఉంధ్యాల, చిన్నచింతకుంట, అల్లిపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని.. అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం కల్పిస్తుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. బీజేపీ పదేళ్ల పాలనలో అభివృద్ధి కుంటు పడిందన్నాడు. పేద ప్రజల సంక్షేమం, ఉద్యోగ కల్పన, రైతుల రుణమాఫీ, గిట్టుబాటు ధర గాలికి వదిలేశారన్నారు. ఇప్పుడు రాముడి పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు అడిగేందుకు వస్తున్నారని మండి పడ్డారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చుపెట్టడం సమంజసం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి మతతత్వ పార్టీలకు ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్‌కుమార్‌రెడ్డి, యువజన నాయకుడు మిథున్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

భూత్పూర్: తాటిపర్తికి చెందిన నరేష్ గౌడ్ (30) చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. నరేష్ గౌడ్‌తో పాటు అదే గ్రామానికి చెందిన బాలకృష్ణ క్యాటరింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం భూత్పూర్ మున్సిపాలిటీలోని శేరిపల్లి (బి)లో క్యాటరింగ్ ఆర్డర్ రావడంతో ట్రాలీ ఆటోలో క్యాటరింగ్‌కు వెళ్లారు. తిరిగి తాటిపర్తి వెళ్తుండగా గ్రామ సమీపంలో ట్రాలీ ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో నరేష్‌గౌడ్‌కు తీవ్రగాయాలు కాగా, బాలకృష్ణ స్వల్పగాయాలతో బయటపడ్డాడు. కాగా నరేష్‌ను చికిత్స నిమిత్తం 108లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. కాగా అదేరోజు రాత్రి చికిత్స పొందుతూ అతడు మృతిచెందాడు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. కాగా నరేష్ గౌడ్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు నారాయణ గౌడ్, నర్సింహులు గౌడ్, సత్యనారాయణ, మాజీ సర్పంచ్‌లు వెంకటయ్య, ఫసియోద్దీన్‌లు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కంకర రోడ్డుపై కష్టాలు ఇంకెన్నాళ్లు



రాజాపూర్: మండల పరిధిలోని సింగమ్మ గడ్డ తండా నుంచి అంజమ్మ తండా వరకు బీటీరోడ్డు మంజూరు కావడంతో రోడ్డు పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ కంకరవేసి వదిలేశాడు. నెలలు గడుస్తున్నా బీటీ వేయకపోవడంతో ప్రతిరోజు వాహనదారులు, గిరిజన తండాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే ఎండాకాలం కావడంతో పరిచిన కంకరరోడ్డుపై వాహనాలతో వెళ్తుంటే టైర్లు పగిలి ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నారు.

పంద్రాగస్టులోగా రుణమాఫీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ రూరల్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారని.. పంద్రాగస్టులోగా ఏకకాలంలో రూ. 2 లక్షలు రైతు రుణమాఫీ చేస్తామని యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహాస్వామి సాక్షిగా ఆయన మాట ఇచ్చారని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం కోడూర్, తెలుగుగూడెం, అప్పాయిపల్లి, ఓబ్లాయిపల్లి తండా, ఓబ్లాయిపల్లి గ్రామాల్లో ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ పాలనలో కేసీఆర్ పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయలేదని.. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ. లక్ష కోట్లు కేటాయించారన్నారు. రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరుపై సవతి తల్లి ప్రేమ చూపారని మండిపడ్డారు. చల్లా వంశీచంద్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, బెక్కరి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి, మాజీ జెడ్పీటీసీ శేఖర్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు గోవింద్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, నాయకులు ప్రతాప్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, మోహన్‌రెడ్డి, ఆంజనేయులు, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో చికిత్స చేయించుకోవాలి



పరీక్షలు చేస్తున్న జిల్లా అధికారి జరీనాబేగం

గండేడ్: లెప్రసీ బాధితులు సకాలంలో చిక్సితలు చేయించుకోవాలని జిల్లా అధికారిణి జరీనాబేగం పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆరోగ్యకేంద్రంలో సల్కర్‌పేట్, పగిడ్యాల్, బల్సుర్‌గొండ, రంగారెడ్డిపల్లి తదితర గ్రామాల నుంచి వచ్చిన 35 మందికి పరీక్షలు నిర్వహించారు. కాగా ముగ్గురికి పాజిటివ్ ఉన్నట్లు తెలిపారు. దీంతో వారికి మందులు అందజేశారు. లెప్రసీ ప్రమాదకరమైంది కాదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వ్యాధి సోకినట్లు అనుమానం వస్తే సమీప కేంద్రాలకు వెళ్లి పరీక్షించుకోవాలన్నారు. మందులు సరిగ్గా వాడితే సరిపోతుందన్నారు. గ్రామాల్లో ఆశా వర్కర్లు, ఆయా సబ్‌సెంటర్ల వైద్య సిబ్బంది అవగాహన కల్పించి వారు సకాలంలో వైద్య సేవలు పొందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా లెప్రసీ సూపర్‌వైజర్ నర్సింహారెడ్డి, మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో చండీహోమం



మీనాంబరం ఆలయంలో పల్లకీసేవ

జడ్చర్ల టౌన్: అమావాస్య పురస్కరించుకుని లోక కల్యాణార్థం స్థానిక శ్రీగిరిక్షేత్రం అష్టలక్ష్మి ఆలయంలో భక్తిశ్రద్ధలతో చండీహోమం నిర్వహించారు. ఆచార్య కృష్ణస్వామి నేతృత్వంలో అమ్మవారికి ముందుగా కుంకుమార్చన, పంచామృతాభిషేకం జరిపించారు. అనంతరం వేదమంత్రోచ్ఛరణాల మధ్య చండీహోమం చేశారు. అనంతరం అన్నదానం చేపట్టారు. బాదేపల్లి పెద్దగుట్ట వద్ద ఉన్న వీరభద్రస్వామి ఆలయంలోనూ అమావాస్య పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

పల్లకీసేవ

మాసశివరాత్రి పురస్కరించుకుని సోమవారం అర్ధరాత్రి మండలంలోని మీనాంబరం పరుసవేదీశ్వర ఆలయంలో పల్లకీసేవ, శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వేడుకలతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది.

రాజాపూర్‌లో భద్రతా బలగాల కవాతు



కవాతులో పాల్గొన్న సిబ్బంది

రాజాపూర్: మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో భద్రతా బలగాల కవాతు నిర్వహించారు. ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీఎస్పీ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించకుండ సహకరించాలన్నారు. జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జునగౌడ్, ఎస్‌ఐ రవి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఖాళీబిందెలతో రోడ్డెక్కిన మహిళలు



రోడ్డుపై ఆందోళన చేస్తున్న మహిళలు

రాజాపూర్: మండల కేంద్రంలోని మూడో వార్డులో గత నెల రోజులుగా మిషన్ భగీరథ నీరు రావడం లేదు. దీంతో మంగళవారం వార్డులోని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాళీబిందెలతో కుచ్చర్‌కల్ రోడ్డులో బైఠాయించి ధర్నా చేశారు. సమస్యపై సంబంధిత అధికారులకు వివరించిన వారు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పరిష్కరించకపోతే జాతీయ రహదారిపై ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

డాక్టరేట్ ప్రదానం



మహబూబ్‌నగర్ న్యూటౌన్: పల్లెమోనికాలనీకి చెందిన ఎం. రాజలక్ష్మికి ఆంగ్ల సాహిత్యంలో ఉస్మానియా యూనివర్సిటీ మంగళవారం డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆంగ్ల విభాగం అధ్యాపకులు డాక్టర్ బి.అశోక్ పర్యవేక్షణలో ఆమె చేసిన అధ్యయనానికి గానూ డాక్టరేట్ వరించినట్లు వివరించారు. ప్రస్తుతం ఆమె తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, ఆంగ్ల విభాగం అధిపతిగా పనిచేస్తున్నారు.

పథకాలను ప్రజలకు వివరించాలి



వెన్నాచేడ్‌లో ఇంటింటి ప్రచారం

నవాబుపేట: మండల పరిధిలోని గిరిజన తండాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. డీసీసీ అధికార ప్రతినిధి దుశ్యంత్‌రెడ్డి పుట్టోనిపల్లి తండా, రాంసింగ్, పున్యానాయక్, హజిలాపూర్, వెంకటేశ్వర, మెట్టుగడ్డతండాల్లో పర్యటించి ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి ఓటేయాలని కోరారు. పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య, ఎంపీటీసీ తులసీరాం నాయక్, గోపాల్‌నాయక్, నీల్యానాయక్, వాసు యాదవ్, రాజశేఖర్ ఉన్నారు.

గండేడ్: కాంగ్రెస్‌తోనే సుపరిపాలన సాధ్యం అని జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శి గంగుల పుల్లారెడ్డి, మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి పేర్కొన్నారు. వెన్నాచేడ్, సల్కర్‌పేట్, మన్సూర్‌పల్లి, కొండాపూర్, కొండారెడ్డిపల్లి, జిన్నారం, గండేడ్ తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నరసింహరావు, అనంతలక్ష్మారెడ్డి, ఆశిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ బాలయ్య పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ రూరల్: పదేళ్ల బీజేపీ పాలనలో దేశం అభివృద్ధిలో వెనుకబడిందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా కమిటీ సభ్యుడు కడియాల మోహన్ అన్నారు. మంగళవారం మండలంలో బీజేపీని ఓడించండి, దేశాన్ని రక్షించండి అనే నినాదంతో ప్రచారం నిర్వహించారు. చల్లా వంశీచంద్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సీపీఎం ప్రచురించిన కరపత్రాలు, బుక్‌లెట్స్‌ను ప్రజలకు పంపిణీ చేశారు. నాయకులు హన్మంతు, ఖాదర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు. వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ఎమ్మార్పీఎస్ (టీఎస్) దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెపోగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు ఎన్నికల ప్రచారం ప్రచారం నిర్వహించారు. మంగళవారం మండలంలోని మాచన్‌పల్లి, పోతన్‌పల్లి, కోటకదిర గ్రామాల్లో పర్యటించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల కృష్ణ, కార్యదర్శి నరసింహా పాల్గొన్నారు.

దేశంలో నూటికి 85 శాతం ఉన్న అణగారిన వర్గాల అభివృద్ధితో పాటు దళిత బహుజనుల ఆడబిడ్డలకు, దళితులకు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రక్షణ ఉంటుందని మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మూలె కేశవులు తెలిపారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్లు రద్దు చేస్తారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించుకుందామని కోరారు. నాయకులు యాదయ్య, చర్ల శ్రీను, రాజయ్య, లక్ష్మణ్, మైబు, ఆనంద్, విష్ణుమూర్తి పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న సీపీఎం నాయకులు

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం



జిల్లాకేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న గంజి వెంకన్న తదితరులు

స్టేషన్ మహబూబ్‌నగర్: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని న్యూప్రేమ్‌నగర్ 18వ వార్డులో మంగళవారం బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థికి మద్దతుగా ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గంజి వెంకన్న మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో నాయకులు అనిల్‌కుమార్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

గండేడ్: అర చేతిలో స్వర్గం చూపిస్తామంటూ టన్నుల కొద్దీ హామీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పెంట్యానాయక్ పేర్కొన్నారు. మంగళవారం కొండారెడ్డిపల్లి, పగిడ్యాల్, వెన్నాచేడ్, బల్సుర్‌గొండ, జిన్నారం, పెద్ద వార్వాల్, పంచాంగల్ తండా తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పీఏసీఎస్ డైరెక్టర్‌లు రాంరెడ్డి, వెంకటయ్య, రాజ్‌కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్: తెలంగాణ ప్రజలను అమలు సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ మోసం చేసిందని, పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని మద్దిగట్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, విండో చైర్మన్ కదిరె అశోక్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

రాజాపూర్: కాంగ్రెస్ పాలనను ప్రజలు ఛీ కొడుతున్నారని మండల అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, మాజీ సర్పంచ్ కప్పెరిబచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, విజయ్, రమేష్‌నాయక్, మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట: ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి సతీమణి గీతారెడ్డి మంగళవారం ఇప్పటూర్, కూచూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్ల చేతిలో చేయి వేసి ఓటేయాలని కోరారు.

మహమ్మదాబాద్: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను తప్పకుండా గెలిపించాలని జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం సంగాయపల్లి, బాపనికుంటతండా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అధ్యక్షుడు భిక్షపతి, గోపాల్‌రెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మద్దిగట్లలో..